# బీఆర్ఎస్‌తోనే సంక్షేమం

- జడ్పీ చైర్‌పర్సన్ విజయాగణపతి
- హుజూరాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డికి మద్దతుగా ఇంటింటా ప్రచారం



ఇల్లందకుంటలో ఇంటింటా ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ఇల్లందకుంట, నవంబర్ 20: ఈ ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటు వేసి బీఆర్ఎస్ పార్టీని గెలిపించుకుంటేనే సంక్షేమం కొనసాగుతుందని జడ్పీ చైర్‌పర్సన్ విజయాగణపతి, మున్సిపల్ మాజీ చైర్మన్ రామస్వామి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ కందాల కొమురెల్లి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ హుజూరాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డికి మద్దతుగా ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కౌశిక్‌రెడ్డిని గెలిపించుకుంటే గ్రామాభివృద్ధితో పాటు పలు సంక్షేమ పథకాలను పొందవచ్చన్నారు. ఇక్కడ ఎంపీటీసీ విజయకుమార్, బీఆర్ఎస్ గ్రామాధ్యక్షుడు కందాల విక్రమ్, మాజీ ఎంపీటీసీ రాంస్వరణ్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు కౌశిక్, ఎల్లయ్య, రంజిత్, రామకృష్ణ, రవీందర్, రమేశ్, కుమారస్వామి, దేవేందర్, వేణు తదితరులు ఉన్నారు.

**సిర్సపల్లి ఇంటింటా ప్రచారంలో..**

హుజూరాబాద్ రూరల్, నవంబర్ 20: సిర్సపల్లి గ్రామంలో సింగిల్ విండో చైర్మన్ ఎడవెల్లి కొండల్‌రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. సీఎం కేసీఆర్ చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. కారు గుర్తుకు ఓటేసి బీఆర్ఎస్ అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రామారావు, ఉప సర్పంచ్ వెంకట్రావు, నాయకులు మురళీ, కరుణాకర్, లింగారెడ్డి, రామారావు, సంపత్, భిక్షపతి, సాయి, చిరంజీవి, కొమురయ్య, కార్తిక్‌రావు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



హుజూరాబాద్ రూరల్ : సిర్సపల్లి గ్రామంలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు


# ఈటల ఓటమి ఖాయం

- బీఆర్ఎస్‌ను గెలిపిస్తే హుజూరాబాద్‌లో మరింత అభివృద్ధి
- కారుగుర్తుకు ఓటేసి పాడి కౌశిక్‌రెడ్డికి భారీ మెజార్టీ అందించాలి
- మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ కొలిపాక నిర్మల, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్
- ఇంటింటా ఎన్నికల ప్రచారం




7వ వార్డులో గడపగడపకు తిరుగుతూ ఓటు అభ్యర్థిస్తున్న మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ నిర్మల, పార్టీ పట్టణ అధ్యక్షుడు శ్రీనివాస్, బీఆర్ఎస్ నాయకులు

హుజూరాబాద్‌టౌన్, నవంబర్ 20: ఈ నెల 30న జరుగనున్న ఎన్నికల్లో హుజూరాబాద్ బీజేపీ నాయకుడు ఈటల రాజేందర్ ఓటమి దాదాపు ఖాయమైందని ప్రజల నాడిని బట్టి తెలుస్తున్నదని మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ కొలిపాక నిర్మల, బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్ పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని 7వ వార్డులో మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ కొలిపాక నిర్మల, బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్, 29వ వార్డులో స్థానిక కౌన్సిలర్ రమేశ్, 27వ వార్డులో స్థానిక కౌన్సిలర్ శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో కార్యకర్తలు, నాయకులు బీఆర్ఎస్ అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డికి మద్దతుగా ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, 17 సంవత్సరాలుగా హుజూరాబాద్ ఎమ్మెల్యేగా, మంత్రిగా ఉన్న ఈటలని బీఆర్ఎస్ పార్టీని చూసే గెలిపించారు కానీ, ఆయనను చూసి కాదన్నారు. హుజూరాబాద్‌లో బీఆర్ఎస్ అభ్యర్థులకు తప్ప, వేరే వారికి ఇక్కడ అవకాశం లేదన్నారు. ఈటల బానిస పార్టీకి వెళ్లి తన బలం బీఆర్ఎస్‌లో ఉన్నప్పుడు ఎలా ఉందో అలాగే కొనసాగుతున్నదనే భ్రమలో ఉన్నాడన్నారు. పాడి కౌశిక్‌రెడ్డిని గెలిపిస్తే హుజూరాబాద్‌లో మరింత అభివృద్ధి, ప్రగతి జరుగుతుందని, అందుకని ప్రజలు బీఆర్ఎస్‌కు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. రోజురోజుకూ కౌశిక్‌రెడ్డికి ప్రజల్లో పెరుగుతున్న ఆదరణను బట్టి చూస్తే ఇప్పటికే ఆయన గెలుపు ఖాయం అయినప్పటికీ, అత్యధిక మెజార్టీ సాధనే లక్ష్యంగా తామంతా కృషి చేస్తున్నామన్నారు. ప్రతి నాయకుడు, కార్యకర్త ఒక సైనికుడులా గడపగడపకూ తిరుగుతూ రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను కరపత్రాల ద్వారా వివరిస్తూ ఓటు అడుగుతున్నామని చెప్పారు. కాంగ్రెస్, బీజేపీలకు ఓటేస్తే రాష్ట్రంలో వెనుకటి ఇబ్బందులు పునరావృతమవుతాయని రైతులు, ప్రజలు గుర్తించాలన్నారు. పూర్తి స్థాయిలో రైతులు, దళితులు, అన్ని వర్గాల వారు సీఎం కేసీఆర్ పాలనపై సంతోషంగా ఉన్నారని, అన్ని వర్గాల వారు బీఆర్ఎస్ పార్టీకి, రాష్ట్ర ప్రభుత్వానికి అండగా ఉన్నారని తెలిపారు. 7వ వార్డులో బీఆర్ఎస్ నాయకులు నవీన్, వసంత, రాధిక, రాజేశ్వరి, అలేఖ్య, సమ్మయ్య, సారయ్య, నాగరాజు, బన్నీ, రామకృష్ణ, సంపత్, రంజిత్, మహేశ్, కన్నయ్య, 27వ వార్డులో స్థానిక కౌన్సిలర్ తాళ్లపల్లి శ్రీనివాస్‌గౌడ్, బీఆర్ఎస్ వార్డు అధ్యక్షుడు మూశం మార్కండేయ, సోషల్‌మీడియా అధ్యక్షుడు వెంకటరమణగౌడ్, 29వ వార్డులో కౌన్సిలర్ ముక్క రమేశ్, నాయకులు మొలుగు శ్రీనివాస్, అనిల్, ఎర్ర రవి, ముక్క కనకలక్ష్మి, ముక్క చిన్న రమేశ్, పర్లపల్లి శ్రీలత, మైస అనుజ, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



హుజూరాబాద్‌టౌన్: 29వ వార్డులో కరపత్రాలు పంచుతూ ఓటు అభ్యర్థిస్తున్న కౌన్సిలర్ రమేశ్, నాయకులు



27వ వార్డులో గడపగడపకు తిరిగి కరపత్రాలు పంచుతూ ఓటు అడుగుతున్న కౌన్సిలర్ శ్రీనివాస్‌గౌడ్, నాయకులు

## శాంతియుత వాతావరణంలో ఎన్నికలు జరుగాలి

**హుజూరాబాద్ ఏసీపీ ఎల్ జీవన్‌రెడ్డి • సమస్యాత్మక పోలింగ్ స్టేషన్ల సందర్శన**



పోలింగ్ సిబ్బందికి సూచనలు చేస్తున్న ఏసీపీ జీవన్‌రెడ్డి

జమ్మికుంట, నవంబర్ 20: అసెంబ్లీ ఎన్నికలు శాంతియుత వాతావరణంలో జరుగాలని, అందుకు అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని హుజూరాబాద్ ఏసీపీ ఎల్ జీవన్‌రెడ్డి కోరారు. సోమవారం ఆయన మున్సిపల్ పరిధిలోని మోత్కులగూడెం, మండలంలోని మడిపల్లి, కోరపల్లిలో గల సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఎన్నికల నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు. సిబ్బందికి తగిన సలహాలు, సూచలను అందించారు. అనంతరం ఏసీపీ మాట్లాడుతూ.. ఎన్నికలు పకడ్బందీగా నిర్వహిస్తామని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా నిఘా ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. సమస్యాత్మక కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారించామని పేర్కొన్నారు. ఇప్పటికే మండలంలోని పలు గ్రామాల్లో, మున్సిపల్ పరిధిలోని పలు వార్డుల్లోని పాతనేరస్తులు, సమస్యాత్మక వ్యక్తులను బైండోవరు చేశామని తెలిపారు. ఎన్నికల సందర్భంగా ఆయా పార్టీల నాయకులు, కార్యకర్తలు కోడ్‌కు లోబడి ప్రచారాలు చేసుకోవచ్చుని, నిబంధనలు అతిక్రమిస్తే చర్యలుంటాయని హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ తమ ఓటును సద్వినియోగం చేసుకోవాలని, ఓటర్లు నిర్భయంగా ఓటు వేయాలని పిలుపునిచ్చారు. ఆయన వెంటన సీఐ బర్పాటి రమేశ్, ఎస్ఐలు శ్రీధర్, రాజేశ్, సిబ్బంది ఉన్నారు.

## బాధిత కుటుంబానికి 'గెల్లు' పరామర్శ



రాజయ్య చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న గెల్లు శ్రీనివాస్ యాదవ్

జమ్మికుంట, నవంబర్ 20: మండలంలోని గండ్రపల్లి గ్రామానికి చెందిన రావుల రాజయ్య ఇటీవల మృతి చెందగా, సోమవారం బాధిత కుటుంబాన్ని రాష్ట్ర టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్, బీఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్ పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుడి చిత్ర పటానికి పూలమాల వేసి, నివాళులర్పించారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఆయన వెంట జమ్మికుంట పీఏసీఎస్ చైర్మన్ పొనగంటి సంపత్, కౌన్సిలర్ పొనగంటి రాము, బీఆర్ఎస్ నాయకులు తోట లక్ష్మణ్, ఆవుల తిరుపతి యాదవ్, తదితరులున్నారు.

## రైతులకు అవగాహన సదస్సు



పోతిరెడ్డిపేటలో అవగాహన సదస్సుకు హాజరైన రైతులు

హుజూరాబాద్ రూరల్, నవంబర్ 20: మండలంలోని పోతిరెడ్డిపేట గ్రామంలో ఏరిస్ అగ్రో లిమిటెడ్ కంపెనీ 54సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సోమవారం రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా యాసంగి వరి సాగులో వచ్చే పోషకలోపాలు, చీడపీడల నివారణ చర్యల గురించి కంపెనీ ప్రతినిధులు వివరించారు. అలాగే సూక్ష్మ పోషకాల ప్రాముఖ్యతను తెలిపారు. కార్యక్రమంలో కంపనీ ప్రతినిధులు పున్నంచందర్, మునీందర్‌రెడ్డి, రమేశ్, శ్రీనివాస్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## నేడు మండల సర్వసభ్య సమావేశం

హుజూరాబాద్ రూరల్, నవంబర్ 20: పట్టణంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో మంగళవారం ఎంపీపీ ఇరుమల్ల రాణి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో జయశ్రీ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, వివిధ శాఖల అధికారలు హాజరు కావాలని కోరారు.

## అక్రమంగా మద్యం తరలించినా, అమ్మినా చర్యలు

జమ్మికుంట, నవంబర్ 20: అక్రమంగా మద్యం తరలిస్తున్న అంబటి రమేశ్‌పై కేసు నమోదు చేసినట్లు ఎక్సైజ్ సీఐ ఎండీ అక్బర్ హుస్సేనే తెలిపారు. ఆయన తెలిపిన వివరాలిలా ఉన్నాయి. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పట్టణంలోని హుజూరాబాద్ ప్రధాన రహదారిలో వాహనాలు తనిఖీ చేస్తున్నారు. బజాజ్ ప్లాటినం ద్విచక్ర వాహనంపై రమేశ్ అనే వ్యక్తి అనుమానాస్పదంగా కనిపించాడు. వాహనం తనిఖీ చేయగా, అక్రమంగా మద్యం తరలిస్తున్నట్లు గుర్తించారు. రూ.31,930 విలువైన మద్యాన్ని, వాహనాన్ని సీజ్ చేశారు. రమేశ్‌పై కేసు నమోదు చేశామని ఎక్సైజ్ సీఐ చెప్పారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. అక్రమంగా మద్యం తరలించినా, అమ్మినా, నిల్వ చేసిన వ్యక్తులపై కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఇక్కడ ఎస్ఐలు రమాదేవి, కబీర్‌దాస్, హెడ్ కానిస్టేబుల్ ఐలయ్య, కానిస్టేబుళ్లు విశ్వజ్ఞ, రేణుక, మౌనిక ఉన్నారు.